క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలకోడేరు: గొరగనమూడి 33 కేవీ ఫీడర్‌పై చెట్ల కొమ్మలు తొలగించే నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విస్సాకోడేరు, పెన్నాడ, గొరగన మూడి, శృంగవృక్షం, వేంద్ర, కొండేపూడి గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు, సహకరించాలని ఆయన కోరారు.

జాతీయ విపత్తుగా రైతులను ఆదుకోవాలి



భీమవరంలో డీఆర్వో శ్రీమన్నారాయణరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

భీమవరం: కరువు, తుపాను నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి రైతాంగానికి తక్షణ సహాయంగా అందించాలని అఖిలపక్ష రైతు సంఘాలు, సీపీఐ, సీపీఎం, ఫార్వర్డ్ బ్లాక్ తదితర పార్టీలు డిమాండ్ చేశాయి. గురువారం భీమవరంలో కలెక్టరేట్ వద్ద అఖిలపక్షాల రైతు ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వో బి శ్రీమన్నారాయణరెడ్డికి అందించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు జుత్తిగ నర్సింహమూర్తి, లంక కృష్ణమూర్తి, తమ్మినీడి నాగేశ్వరరావు, కలిశెట్టి వెంకట్రావు, చెల్లబోయిన రంగారావు, కె లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్



ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న సంతోష్‌శ్రీనివాస

భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో యూసర్ ఇంటర్ఫేస్, యూజర్ ఎక్స్‌పీరియన్స్, డిజైన్‌కు సంబంధించి వర్క్‌షాప్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్పుల్ లేన్‌సంస్థ వ్యవస్థాపక సీఈవో కె.సంతోష్‌శ్రీనివాస్ మాట్లాడుతూ డిజైన్స్‌కు పెరుగుతున్న డిమాండ్, ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కోడింగ్‌తో సంబంధం లేకుండా అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో కె.భవానీప్రసాద్, కళాశాల టెక్నాలజీ సెంటర్ హెడ్ ఎం.గోపాలకృష్ణమూర్తి, ఎం.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ మహిళా సంఘం సేవలు ప్రశంసనీయం



భీమవరంలో స్వేచ్ఛ మహిళా సంఘం కార్యాలయంలో వెంకటగిరి

భీమవరం: పట్టణంలోని స్వేచ్ఛ మహిళా సంఘం కార్యాలయాన్ని గురువారం భీమవరం సబ్ జైల్ సూపరింటెండెంట్ వెంకటగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం డివిజన్‌లోని 11 మండలాల మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకున్న స్వేచ్ఛ మహిళా సంఘం ద్వారా మహిళలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ మహిళా హక్కులను తెలియజేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు గత 15 ఏళ్లుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షుడు అల్లు శ్రీనివాస్, స్వేచ్ఛ మహిళా సంఘం అధ్యక్షురాలు ధర్మావతి, కార్యదర్శి నీలిమ, కె.వి జయలక్ష్మి, కె.సునీత, డి.పద్మ, వై.గౌరీ, ఎ.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం కడుపు నొప్పి తాళలేక వ్యక్తి పురుగు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన ఆరేపు బాలాజీ (26) మండలంలోని నరసింహపురం గ్రామంలో ప్రైవేటు ట్రాన్స్‌పోర్టులో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. గత నెల 29న బాలాజీకి కడుపు నొప్పి విపరీతంగా రావడంతో తట్టుకోలేక మొక్కలకు వాడే రసాయనాన్ని సేవించాడు. బంధువులు, స్నేహితులు భీమవరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏలూరు, విజయవాడలోని హాస్పటల్స్‌కు తరలించారు. బాలాజీ ఆరోగ్యం రోజురోజుకూ క్షీణించడంతో బుధవారం మృతి చెందాడు. ఆయన పెదనాన్న ఆరేపు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ఏఎస్సై డి. సంజీవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గత నాలుగున్నరేళ్లలో 99 శాతం పైగా అమలు చేశారని, రాష్ట్రాభివృద్ధి ఆయనతోనే సాధ్యమని ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు అన్నారు. భీమవరం మండలంలోని నరసింహపురం గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన గురువారం వై ఏపీ నీడ్స్ జగన్‌కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఉన్న ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, సర్పంచ్ ఇందుకూరి ఆంజనేయరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.పాండురంగారావు, ఇంజుమూరి జాన్సన్, విక్టర్ బాబు, మజ్జి సుబ్రహ్మణ్యం, గొట్టుముక్కల పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పట్టణంలో..

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని 22వ వార్డులో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వార్డు ఇన్‌చార్జ్ బి.జయరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించి, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి ఏఎస్‌రాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన ప్రజలకు అందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కోడే యుగంధర్, నల్లం రాంబాబు,పెన్నాడ శ్రీను, గంటా సుందర్‌కుమార్, పాలపర్తి జోనా, ఎండీ కరీముల్లా భాషా, మద్దుల కరుణాకర్, ఎడ్వార్డ్, గుంటి ప్రభు, పత్తివాడ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే జగన్ ప్రభుత్వ లక్ష్యం

ఉండి: పేదల అభివృద్ధే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని ఉణుదుర్రులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు పొందిన లబ్ధిని తెలిపే డిజిటల్ బోర్డును ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ పార్టీ పతాకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చేశారని అన్నారు. ప్రజలు వారి జీవితంలో ఊహించని లబ్ధిని ప్రభుత్వం నుంచి పొందారని అన్నారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ పాలన కనీవినీ ఎరుగని విధంగా ప్రజలను సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తుతోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఈ నాలుగున్నరేళ్ల పాలనలో రూ.4 నుంచి రూ.7 లక్షల లబ్ధిని పొందారన్నారు. అవే కాకుండా ఇంటి స్థలం, నిర్మాణానికి రుణం వంటివి అదనం అన్నారు. ఈ రోజుల్లో ఏ మారుమూలన చూసినా సెంటున్నర స్థలం రూ.3 లక్షలు పలుకుతోందన్నారు. అదే మేజర్ గ్రామాల్లో రూ.7 లక్షల వరకు ధర ఉంటుందన్నారు. ఈ విధంగా ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.9 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు సంక్షేమ లబ్ధి అందిందన్నారు. దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయనంత మంచిని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మీ, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూనపరాజు వర్మ, ఎంపీటీసీ అల్లూరి మాధవీ అంజిరాజు, యండగండి సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, పైలా సత్యనారాయణ, పొట్ల పవన్, గోపే మనోహర్, విప్పర్తి శ్రీనివాస్, వెలగపల్లి టోనీ, కొండుబోయిన సూరి, జేఎస్‌సీ కన్వీనర్ టీ రామకృష్ణ పాల్గొన్నారు.



భీమవరం అర్బన్: నరసింహపురంలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు



భీమవరం (ప్రకాశంచౌక్): 22వ వార్డులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఉండి: ఉణుదుర్రులో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కాళ్ల: కోపల్లెలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ, ఎంపీపీ, నాయకులు

వీరవాసరంలో..

వీరవాసరం: గ్రామాల పురోభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు (బాబు) తెలిపారు. రాయకుదురు గ్రామ సచివాలయం–1 వద్ద గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో జరిగిన లబ్ధిని తెలియజేసే ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గెద్దం భారతి, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, నాయకులు గోలగాని సత్యనారాయణ, కడలి ధర్మారావు, పోలిశెట్టి సత్యనారాయణ, నేతల జ్ఞాన సుందరరాజు, పోలిశెట్టి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి.. సీఎం వైఎస్ జగన్

కాళ్ల: సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగొళ్ళ ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, మండల కన్వీనర్ గణేష్న రాంబాబు అన్నారు. కోపల్లె గ్రామంలో ఆంధ్ర రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని గురువారం గ్రామంలో సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెడ్పీటీసీ, ఎంపీపీ గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు. అదేవిధంగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల మనసు గెలుచుకున్న వైఎస్ జగన్ మళ్లీ సీఎం అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విద్యకు పెద్దపీట వేస్తూ పేద విద్యార్థుల విద్యకు ఆర్థిక సాయం చేస్తూ అండగా నిలుస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమ సారథిగా నిలిచారని పేర్కొన్నారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రజలంతా ఆర్థికంగా అభివృద్ధి చెందిన నాడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజల అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కృషి చేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి, సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. ఇదే విషయాన్ని గ్రామంలో ప్రజలందరూ తెలియజేయాలని కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, ఎంపీటీసీ లంక భవాని, దంతులూరి కోటేశ్వరరాజు,వేగేశ్న వెంకటరామరాజు, రామారావు, కొంచాడ శీను,శివ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేటును ఢీకొన్న లారీ

ఉండి: లారీ అదుపుతప్పి ఢీ కొట్టడంతో ఉండి రైల్వే గేటు పాక్షికంగా ధ్వంసమైంది. అయితే రైల్వే సిబ్బంది వెంటనే మరమ్మతులు చేసి గేటును పునరుద్ధరించారు. వివరాలిలా ఉన్నాయి. గురువారం ఉండి నుంచి ఆకివీడు వైపు లారీ వెళుతుండగా, అదే సమయంలో రైల్వేగేటును వేస్తుండగా గమనించిన డ్రైవర్ గేటుదాటేందుకు ప్రయత్నించడంతో లారీ గేటును ఢీకొట్టింది. దీంతో గేటు ఓ వైపు విరిగిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. అధికారులు తక్షణమే స్పందించి రైలు వస్తున్న సమయంలో గేట్‌మేన్‌తో సహా పలువురు స్థానికులు సహకారంతో రైలు వెళ్లిన అనంతరం రెండు గంటలపాటు రైల్వే సిబ్బంది గేటుకు మరమ్మతులు చేసి పునరుద్ధరించారు.

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

భీమవరం: ఆశ వర్కర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. భీమవరం కలెక్టరేట్ వద్ద గురువారం ఆశ వర్కర్లు చేపట్టిన ధర్నాకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. పోరాటం ద్వారానే మాత్రమే హక్కులు సాధించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో చింతపల్లి లక్ష్మి, దిగుపాటి జ్యోతి, లారెన్స్ కుమారి, బేగం, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సప్త శ్రీనివాసుల దర్శనానికి ప్రత్యేక బస్సు సర్వీసులు

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం డిపో నుంచి ధనుర్మాసంలో ఒకే రోజున సప్త శ్రీనివాసులను దర్శించుకునేందుకు ప్రత్యేక బస్ సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ పీఎస్వీఎం సత్యనారాయణ మూర్తి తెలిపారు. ప్రసిద్ధ దేవాలయాలైన అప్పనపల్లి, అబ్బిరాజుపాలెం, కొడమంచిలి, అన్నవరప్పాడు, వాడపల్లి, ద్వారకాతిరుమల, పారిజాతగిరి పుణ్య క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతుందని ఈ బస్సులు ప్రతి శనివారం ఉదయం భీమవరం బస్టాండ్ నుంచి 5 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 8 గంటలకు బస్టాండ్ చేరుతుందని తెలిపారు. ఈ యాత్రకు పల్లె వెలుగు బస్సులకు రూ.350, ఎక్స్‌ప్రెస్ రూ.400, అల్ట్రాడీలక్స్ రూ.500 ఈ సర్వీసులకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. రిజర్వేషన్ కోసం 96660 89036కు ఫోన్ చేయాలని కోరారు.

17 నుంచి 'వికసిత భారత్'

పాలకోడేరు: వికసిత భారత సంకల్ప యాత్ర మండలంలో ఈ నెల 17 నుంచి ప్రారంభమవుతుందని ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.నాగేంద్ర కుమార్ గురువారం తెలిపారు. ఈ వాహనం అయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్దకు వస్తుందని, అధికారులు కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరించడమే కాక, ఆ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకుంటారు. అర్హులైన వారికి ఈ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటారు.

వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయాలి

భీమవరం: పదవులు అలంకారప్రాయం కాదని పదవులు పొందిన నాయకులు వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా నియమితులైన నామన మహేష్ గురువారం శ్రీనివాస్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడమేగాక ప్రజలకు అవసరమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా పేరుతెచ్చుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్ సీపీకి అనుకూలంగా తరుణంలో పార్టీ శ్రేణులు ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధిని వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నాయకులు నామన సూర్యభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మహేష్

సీఎం జగన్ పర్యటన విజయవంతం చేయాలి

భీమవరం: పట్టణంలో ఈ నెల 19న నిర్వహించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో భీమవరం మండల వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశం ఆయన మాట్లాడారు. సీఎం జగన్ భీమవరం వస్తున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలకడానికి ఎదురుచూస్తున్నారని ఇలాంటి తరుణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూరు శాతం అమలుచేసిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని అందువల్లనే అన్ని వర్గాల ప్రజలు జగన్ పట్ల మక్కువ చూపుతున్నారన్నారు. క్రమశిక్షణతో పార్టీ శ్రేణులు జగన్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులు సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్

రాయకుదురులో.

వీరవాసరం: ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి భీమవరం పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ మండల ముఖ్య నాయకుల సమావేశం గురువారం రాయకుదురులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా దీవెన పథకానికి సంబంధించిన నగదును మన భీమవరంలో బటన్ నొక్కి జమ చేస్తున్నారన్నారు. డిసెంబర్ 19న భీమవరంలో తలపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు విజయవంతం చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ పోలిశెట్టి సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, సర్పంచ్ సర్పంచ్ గెద్దం భారతి, నాయకులు నేతల జ్ఞాన సుందర్రాజు, నూకల కనకారావు, గెద్దం భాస్కరరావు, పోలిశెట్టి చంటి, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

పంట నష్టంపై కేంద్ర బృందం పరిశీలన



పెదపుల్లేరులో రంగుమారిన ధాన్యం శాంపిల్స్ పరిశీలిస్తున్న కేంద్ర బృంద సభ్యులు



బొండాడలో మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ఉండి: మిచాంగ్ తుపాను వల్ల జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం, ఎఫ్‌సీఐ క్వాసీ బృందం పెదపుల్లేరులో గురువారం పర్యటించింది. జేడీఏ జెడ్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బృందం మండలంలో వరి నష్టంపై వివరాలు సేకరించడమే కాకుండా రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. కోతలు జరిగిన తరువాత ధాన్యం పట్టుబడులు జరగగా పెద్దగా తడిసి మొలకెత్తిన ధాన్యం లేదని వ్యవసాయాధికారులు కేంద్ర బృందం దృష్టికి తెచ్చారు. అయితే కోతలు కోయని వరి చేలు చాలా వరకు ఉన్నాయని ప్రస్తుతం నీటి మట్టం తగ్గడంతో వాటిని కూడా అంచనా వేస్తామని వారికి అధికారులు తెలిపారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం శాంపిల్స్ సేకరించిన కేంద్ర బృందం వాటిని విజయవాడలో పరీక్షించి నష్టాన్ని అంచనా వేస్తారని అధికారులు తెలిపారు. ఏడీఏ సి.శ్రీనివాస్, ఏఓ బీ సంధ్య పాల్గొన్నారు.

కాళ్ల మండలంలో..

కాళ్ల: మండలంలో మిచాంగ్ తుపాను ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలనకు కేంద్ర బృందం మండలంలో పర్యటించింది. మండలంలో బొండాడ, బొండాడపేట, కాళ్ళ గ్రామాల్లో పర్యటించి వర్షాల కారణంగా తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని బృందంలోని అధికారులు పరిశీలించారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాల్లో మొలకెత్తిన ధాన్యాన్ని శాంపిల్స్ సేకరించారు. మండలంలో ఎన్ని ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందో వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు వారు తెలిపారు. పంట నష్టంపై ఆయ గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. జేడీఏ జెడ్.వెంకటేశ్వరరావు, సీఎస్‌డీఎం టీబీ శివరామకృష్ణ, ఏడీఏ సి.శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: మండలంలోని కాళింగగూడెం ప్రాంతంలో నీట మునిగిన వరిచేలను గురువారం కేంద్ర బృందం పరిశీలించింది. పలువురు రైతులు పంట నష్టం వివరాలను బృందానికి వివరించారు. గ్రామ మాజీ సర్పంచ్ గురువెల్లి రఘుప్రసాద్ మాట్లాడుతూ తుపాను ప్రభావానికి వరిచేలు నేలకొరిగి నీట మునిగి తడిసి మొలకలు వచ్చాయని బృందానికి వివరించారు. నష్టం వివరాలు కేంద్రానికి తెలియజేస్తామని బృందం ప్రతినిధులు రైతులకు వివరించారు.

ఈవీఎంపై అవగాహన

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీఓ శ్రీనివాసులరాజు ఆధ్వర్యంలో ఈవీఎంపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ ఓటింగ్ మెషీన్‌పై అవగాహన కలిగి ఉండాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, సూపరింటెండెంట్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూపీఎఫ్ క్రిస్మస్ వేడుక



ఉండి క్రిస్మస్ వేడుకలో మాట్లాడుతున్న జాన్సన్

ఉండి: ఉండిలోని వాగ్దాన ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ కొత్తపల్లి మెల్కిసెదెక్ ఆధ్వర్యంలో గురువారం మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిఫ్ క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రిస్మస్ పాటలు పాడి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ అధ్యక్షుడు,బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలుగురాష్ట్రాల అధ్యక్షుడు మేడిద జాన్సన్ వాక్య సందేశం ఇచ్చారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పాస్టర్స్‌కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగే ప్రతి క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించాలని కోరుకుంటున్నానన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఆ ప్రభువు దీవెనలు ఎప్పుడూ ఉండాలని ప్రార్థనలు చేయాలన్నారు. జెడ్పీటీసీ సభ్యులు రణస్తుల కనకదుర్గ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, కమతం బెనర్జీ, యుపీఎఫ్ మండలాధ్యక్షుడు ఎస్.వరదానం, గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఈలి డేవిడ్‌మార్కు, కే డేవిడ్ రాజు, ఉపాధ్యక్షుడు బీ జోసఫ్, కార్యదర్శి ఎలీషా, నీతిపూడి యోహాను, దానం సువర్ణరాజు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి



ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

పాలకోడేరు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సత్యనారాయణరాజు (చంటి రాజు) అన్నారు. మండల కేంద్రమైన పాలకోడేరులో జల జీవన్ పథకం కింద మంజూరు అయిన రూ.70.65 లక్షలతో 60వేల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఆర్, పైప్‌లైన్ నిర్మాణాలకు ఆయన గురువారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతోందన్నారు. వీటి నిర్మాణాలతో పాలకోడేరు గ్రామానికి దాహార్తి తీరుతుందన్నారు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాల్లో ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మాణం, పైప్‌లైన్ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని త్వరలో వాటిని ప్రారంభిస్తామని ప్రజలకు రెండు పూటలా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ దెందుకూరి వెంకటరాజు, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షులు భూపతిరాజు వంశీకృష్ణంరాజు, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ ఎంపీటీసీ సభ్యులు కొత్తపల్లి స్వాతి, కునాథరాజు నాగలక్ష్మి, కునాథరాజు కృష్ణంరాజు పాల్గొన్నారు.